విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి

విశాలాంధ్ర-కంకిపాడు : పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పెనమలూరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కంకిపాడు బస్టాండ్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. మెరుగు విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా ఇన్‌చార్జ్ కార్యదర్శి టి తాతయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలు నడ్డి విరిసే విధంగా గృహ అవసరాలకు ఉపయోగపడే గ్యాస్‌ను రూ.1,200 వరకు అంచెలంచెలుగా పెంచిందని మండిపడ్డారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం పేద ప్రజల పట్ల వ్యవహరిస్తున్న మొండి వైఖరి విడనాడాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో ప్రజా పోరాటాల ద్వారా బీజేపీ ప్రభుత్వం గద్దె దిగే వరకు సీపీఐ ద్వారా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పెనమలూరు గ్రామ శాఖ కార్యదర్శి బాలస్వామి, పెనమలూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, పార్టీ ఈడుపుగల్లు గ్రామ నాయకులు రమేష్, కంకిపాడు గ్రామ శాఖ కార్యదర్శి పి. రవి, ఉప్పులూరు గ్రామ కార్యదర్శి పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో...

కేంద్రం పెంచిన వంట గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన చేస్తానని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పేదరికం నిర్మూలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన కేంద్ర ప్రభుత్వం మార్చి 1వ తేదీ నుంచి వంట గ్యాస్ ధరను 14 కిలోల సిలిండర్ ధర ఒక్కసారి రూ.50 పెంచి రూ.1150 చేసిందని, కమర్షియల్ గ్యాస్ బండ రూ.350 పెంచిందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన దుయ్యబట్టారు. సామాన్య మానవుడు బతకడానికి కష్టంగా ఉన్న నిత్యావసర వస్తువులు ధరలను నియంత్రించకపోగా రోజురోజుకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలను పెంచుకుంటూ సామాన్య మానవుడు బతుకుదురువే మోయలేని భారంగా ఎంత ప్రభుత్వం వ్యవహరిస్తోందని సీపీఐ ఆదేశాల మేరకు మచిలీపట్నంలో పోలింగపాలెం సెంటర్లో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సామాన్యులు ప్రతి ఒక్కరికి కూడా నిత్యావసర వస్తువుగా ఉన్న వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో సీపీఐ పెంచిన ధర తగ్గించే వరకు పోరాటం చేస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మచిలీపట్నం సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఓడుగు రత్నకుమారి మోక సునీత, ఓడుగు లక్ష్మీ దుర్గ మోకా జయలక్ష్మి ఎండి సలీం నాయకులు మోదుమూడి నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో...

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగించాలని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ పిలుపు మేరకు బుధవారం గన్నవరం సీపీఐ కార్యాలయం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ గ్యాస్ ధర పెరగటంతో నిరుద్యోగం పేదరికం అసమానతలు పెరుగుతాయని, ప్రజల జీవనోపాధి దెబ్బతిందని, ధరలు పెరుగుతాయని వీటికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సొత్తుగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలు ఆస్తులు బాడా పెట్టుబడిదారులకు దారాదత్తం చేయటంతో పాటు ప్రభుత్వరంగ బ్యాంకులు నుంచి తీసుకున్న బాడా వ్యాపారులకు లక్ష కోట్లు రుణాలు మాఫీ చేయడం దారుణం అన్నారు. దేశంలో పేదవాడు మరింత పెదవాడిగా అదానిని అపర కుబేరుని బీజేపీ చేసేందుకు ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు.

మోడీ ప్రభుత్వం అభివృద్ధి ఇదేనా అని ప్రశించారు. గత రెండు సంవత్సరాల్లో 23 కోట్లు మంది పేదరికంలోకి వెళ్లిపోయారని అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదానాలపై ప్రజలకు వివరించాలని అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలలో సైద్ధాంతిక అవగాహన పెంచాలని భవిష్యత్‌లో మరింత పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెంచిన గ్యాస్ ధర తగ్గేవరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముక్కమాల ఉమామహేశ్వరవు, పెద్దు వెంకటరత్నం, కాట్రగడ్డ రామచంద్ర జోషీ, కట్టవరపు విజయరావు, తాడి శివరామకృష్ణ, సామల విజయ్, అలవాల ఏసురాజు, రేమల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం స్పందన సమావేశపు మందిరంలో ఆయన, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌తో కలసి పామర్రు నియోజకవర్గంలోని జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గంలోని తోట్లవల్లూరు మండలంలో లేఅవుట్ల పనుల్లో వెనుకబడి ఉన్నారని, జూలై నుంచి ఇప్పటి వరకు 8 నెలలుగా లేఅవుట్లలో ఏ విధమైన పురోగతిని చూపించలేదంటూ ఎంపీడీఓ, తహసీల్దార్, పంచాయతీ హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేఅవుట్ల మెరక కోసం మట్టి తరలింపుపై అంతిమ నిర్ణయం ఎంపీడీఓ, తహసీల్దార్లదేనని చెప్పారు. లేఅవుట్లలో లెవలింగ్, అప్రోచ్, అంతర్గత రోడ్లు వంటి పనులకు మంజూరు కాని వాటికి సవరణ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్లులో ప్రగతి సాధించడానికి వివిధ శాఖల అధికారులు సమన్వయపరచుకుంటూ ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ జివి. సూర్యనారాయణ, ఎస్ఈ పీఆర్ రమణారావు, ఉయ్యూరు ఆర్డీఓ విజయకుమార్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రైతులు క్రాఫ్ట్ బుకింగ్ చేయించుకోండి : ఏడిఏ రమాదేవి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని ప్రతి రైతు రబీలో మినుము పంట నమోదు చేసుకోవాలని గుడివాడ వ్యవసాయ సహాయ సంచాలకులు నిమ్మగడ్డ రమాదేవి బుధవారం అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో రైతులను ఉద్దేశించి రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వాటిలో భాగంగానే రైతు ధాన్యం కొనుగోలు విషయంలో అలాగే మినుము కొనుగోలు కూడా రైతుకి నష్టం కలక్కుండా గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని అన్నారు. మండలంలోని రైతులు ఈ కే వై సి నమోదు పూర్తి చేసుకుని తమ పంట వివరాలు ఆర్బికే సెంటర్ కు వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు నమోదు జరుగుతున్నందున మిగిలిన రైతులు కూడా త్వరపడి పంట నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. అందుకు మండల వ్యవసాయ సిబ్బంది మిగిలిన రైతులకు అవగాహన కల్పించి నూరు శాతం పంట నమోదయ్యే విధంగా రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని సిబ్బందిని ఏడీఏ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలు చదువుకోవాలన్నది 'వంశీ' ఆశయం

విశాలాంధ్ర-గన్నవరం : నేను చదువుకోవాలి సాయం చేయండి అన్నయ్య అని విద్యార్థి రాసిన బాపులపాడు చెందిన దాయాల దీపికా వాసి ఉత్తర చదిని ఎమ్మెల్యే వంశీమోహన్ చెల్లించి వెంటనే కార్యాలయం సిబ్బందికి ఫోన్ చేసి వెంటనే రూ.20వేలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అందించారు. దీపిక పిన్నమనేని సిద్ధార్థ కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ మూడవ సంవత్సరం చదువుతుంది. ఫీజు రూ.20 వేలు కట్టాలి ఫీజు చెల్లించిన ఎమ్మెల్యే వంశీ మోహన్ దీపికా తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నక్క గాంధీ, యారగొర్ల నగేష్, కిరణ్ కుమార్, గోన్నూరుసీమయ్యా, మద్దాల కిన్ను దీపిక కు చెక్కును అందజేశారు.

అందుబాటులోకి 108 వాహనం

విశాలాంధ్ర-పమిడిముక్కల: వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనం ప్రజలకు అందుబాటులో ఉంటుందని యంపిపి కాసాని వేద సుప్రజ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనం ఉన్న పలు కారణాల వల్ల ఎక్కువ రోజులు మంటాడలో రోడ్డు పక్కన నిలిపివుంచారు. ఈ కార్యక్రమంలో డా,, పద్మజ వైస్ ఎంపీపీ సోషల్ మీడియా కన్వీనర్ కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

4న నాగాయలంకలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక శ్రీరామపాదక్షేత్రం పుష్కర ఘాట్ వద్ద 4న పంచాయతీ మాజీ సభ్యులు తలశిల పూర్ణ చంద్రరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, సీనియర్ పాత్రికేయులు తలశిల నాగేశ్వరరావు ఆర్థిక సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మానవతా సేవా సంస్థ నిర్వాహకుడు తలశిల రఘుశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్యులు దీనిని నిర్వహిస్తారని చెప్పారు. శంకర కంటి ఆసుపత్రివారిచే చేయించబడునని ఆయన అన్నారు. అవసరం ఉన్నవారు 9490636466, 7093617778 నెంబర్ల తో సంప్రదించాలని రఘు శేఖర్ కోరారు.

यूनियन बैंक Union Bank of India — Andhra — Corporation
ఆర్‌పి రోడ్ బ్రాంచ్, సికింద్రాబాద్
అక్స్‌ఫర్డ్ స్ట్రీట్, సరోజిని దేవి రోడ్,
సికింద్రాబాద్-500003

డిమాండ్ నోటీసు SARFAESI యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ వారికి: 1) తమ్మిశెట్టి సుబ్బా రావు (ఋణగ్రహీత మరియు తనఖాదారు), ఫ్లాట్ నెం. 6-5-150, 1వ పోర్షన్, ఎస్‌బి మల్లిఖార్జున కాలనీ, రోడ్ నెం.4, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, 2) తమ్మిశెట్టి సుబ్బారావు యొక్క న్యాయ వారసులు: 1) టి. ధనలక్ష్మి భర్త టి. సుబ్బారావు, డి.నెం. 6-73/19-2ఎ, నందిపల్లి, డిచ్‌పల్లి, నిజామాబాద్, తెలంగాణ-503175, 2) టి.వి. సాయి కృష్ణ తండ్రి లేట్ టి. సుబ్బా రావు, డి.నెం. 6-73/19-2ఎ, నందిపల్లి, డిచ్‌పల్లి, నిజామాబాద్, తెలంగాణ-503175, 3) టి. దివ్య తండ్రి లేట్ టి. సుబ్బా రావు, డి.నెం. 6-73/19-2ఎ, నందిపల్లి, డిచ్‌పల్లి, నిజామాబాద్, తెలంగాణ-503175, హామీదారు: టి. ధనలక్ష్మి భర్త టి. సుబ్బారావు, డి.నెం. 6-73/19-2ఎ, నందిపల్లి, డిచ్‌పల్లి, నిజామాబాద్, తెలంగాణ-503175.

సర్/మేడమ్

విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రింద చర్య ప్రకటన - మీరు మా వద్ద వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయాలకు సంబంధించి-NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మీ ఖాతా తమ్మిశెట్టి సుబ్బా రావు తండ్రి బాలగురవయ్యకు సంబంధించిన బకాయి/వాయిదా/వడ్డీ లను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీఖాతాను తేది: 25.12.2022న NPAగా వర్గీకరించడమైనది. కావున మీరు రూ.50,63,699.52/- (రూపాయలు యాభై లక్షల అరవై మూడు వేల ఆరు వందల తొంభై తొమ్మిది మరియు పైసలు యాభై రెండు మాత్రమే)+వడ్డీ & చార్జీలను మీ ఖాతా/లలో రావల్సిన బకాయిలుగా చూపించడమైనది.

సదుపాయం పేరు రావల్సిన బకాయి మొత్తం (రూ. లక్షలలో)

క్ర.సం.	సదుపాయం/రుణం	పరిమితి	తేది 31.12.2022 నాటికి రావల్సిన బకాయి
1	ఓడి	50.00	51.23
	మొత్తం	50.00	51.23

మేము పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ మీరు మీ ఖాతా/లలోని బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు/మీ రుణ బకాయిలను విడిపించుకొనుటలో మీరు విఫలమైనారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద, మీచే అమలు చేయబడిన రుణపత్రముల నియమ నిబంధనల ప్రకారం రూ.50,63,699.52 మరియు వడ్డీ తో మీ పూర్తి రుణబకాయిని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. కావున విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన హక్కులలో ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా బ్యాంక్ పేరున మీచే కల్పించబడిన దిగువ సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనుటకు మేము ముందుకు సాగెదము.

షెడ్యూల్డ్ ఆస్తుల వివరణ

తేదీ: 09.01.2023, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సామరస్యంగా సేవలందించాలి : ఎస్పీ జాషువా

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజలతో మమేకమవుతూ సామరస్య పూర్వకంగా పోలీస్ సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించిన జిల్లా ఎస్పీ జాషువా బుధవారం స్థానిక గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి సత్యానందంతో కలసి జిల్లా ఎస్పీ జాషువా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడలో డిఎస్పి సత్యానందం పర్యవేక్షణలో పోలీస్ సేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎక్కువగా భర్య, భర్తల మధ్య ఎక్కువగా సమస్యలు ఏర్పాడం జరుగుతునయన్నారు. వారికి ప్రతేకంగా కౌన్సింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా పోలీసులు అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలీసులకు అవసరమైన విలువైన సమాచారాన్ని అందించడంలో మహిళా పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు జయకుమార్, గోవిందరాజులు, తులసీదర్, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్యం అజరామరం

విశాలాంధ్ర-కూచిపూడి : తరతరాల చరిత్ర కలిగిన కూచిపూడి నాట్యం నాటికి నేటికి అజరామరమేనని తూర్పుగోదావరి జిల్లా, తుని తపోవనం పీఠాధిపతులు సచ్చిదానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠంను బుధవారం సందర్శించి నాట్య విద్యార్థుల ప్రదర్శన తిలకించారు. ఈ కార్యక్రమంలో కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, టీచింగ్ అసిస్టెంట్ (మృదంగం) పసుమర్తి హరినాథ శాస్త్రి,విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు హనుమంతరావు, విశ్రాంతి రెవెన్యూఅధికారి ఏలేశ్వరపు రామకృష్ణ ప్రసాద్, గ్రంథాలయ పాలకులు వైవి ఫణి కుమార్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ వై ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కళాజాతర

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం ఆధ్వర్యంలో లింగ ఎంపిక నిషేధ చట్టం పై బుధవారం కళాకారులతో కళా జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. కూచిపూడి, కోసూరు, మొవ్వ సెంటర్లలో కృష్ణాజిల్లాలోని బిళ్ళపాడుకు చెందిన కళాకారులు ఎం శేఖర్ బాబు బృందం తమ బుర్రకథ ద్వారా గర్భస్త్రపూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆ ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎం వేదరాజ్, డాక్టర్ సిహెచ్ రాజేశ్వరిలపర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, ఏఎన్ఎం జి.సమిత, సి హెచ్ ఓ కే దివ్య, ఆశా వర్కర్స్ ఎల్ విజయలక్ష్మి, జి.జశాంక, పి పద్మకుమారి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ A.P.Endowments Tribunal
Amaravathi at Pedakakani
వారి కోర్టులో
O.A. 346/2020

Between :
Sri Ramalingeswara Swamy Vari Devastanam, Kaikaluru Village & Mandal, Krishna Dist - Petitioner
and
Nimmadi Srinu - Respondent
To,
Nimmadi Srinu, S/o. Ramulu R/o. Velampet, Kaikaluru (V&M), Krishna Dist.

పై నెంబరు దావాలో రెస్పాండెంటు హాజరు నిమిత్తం పై కోర్టువారు ది.13-03-23వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై రెస్పాండెంట్ పైన తెలిపిన కోర్టుకి ది.13-03-2023 ఉదయం గం.10.30లకు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని పక్షంలో మీ పరోక్షం కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా తేది : 13-03-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

L.L.Narasimham,
V. Hemalatha
Advocates, Vijayawada.

కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనీల్ కుమార్ అన్నారు. బుధవారం అవనిగడ్డ లోని 2, 3, 5 గ్రామ సచివాలయాలను కైలే అనీల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. అవనిగడ్డ సర్పంచ్ గౌరుముచ్చు ఉమా అధ్యక్షతన 4 వ వార్డులోని నూతన సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కైలే అనీల్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, వర్గ, వర్ణ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీ.ఎం. కే దక్కిందన్నారు. 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేసి ప్రజల గుండెలలో చోటు సంపాదించుకున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని పేదల సంక్షేమం కోసం అహర్నిసలు పరితపిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని రెండోవ సారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకు కడవకొల్లు నరసింహారావు, యువనాయకుడు సింహాద్రి వికాస్, ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైస్.ఎం.పి.పి లు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల వెంకటేశ్వరరావు(కిరణ్), మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, ఎం.పి.టి.సి లు గోళ్ళ కృష్ణకుమారి, తోట గణేష్, అవనిగడ్డ స్వర్ణకుమారి, మేరుగు జెరుషారాణి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, అన్నపరెడ్డి రామదాసు, రేపల్లె శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఓ పి శైలజా కుమారి, తహశీల్దార్ ఎల్. శివరామకృష్ణ లతో పాటు పలువురు నాయకులు, అధికారులు, సచివాలయ వాలంటీర్లు తదితరులు పాల్గోన్నారు.

గ్రామానికి రూ.కోటి సామాజిక ఆస్తులు : ఎమ్మెల్యే కైలే అనిల్

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రతి గ్రామానికి రూ. కోటి రూపాయల సామాజిక ఆస్తిని సమకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ పేర్కొన్నారు.చల్లపల్లి మండల పరిధిలోని పురిటిగడ్డలో రూ. 50 లక్షలతో నిర్మాణదాత డాక్టర్ వేములపల్లి సురేష్ నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని బుధవారంఆయన స్థానిక శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనిల్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్ ఆర్ జీఎస్ నిధులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభివృద్ధికి ఉపయోగించే వారని, నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆ నిధులతో ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం వంటి నిర్మాణాలతో రూ. కోటి విలువ చేసే సామాజిక ఆస్తి సమకూరుస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ భవన నిర్మాణ దాత డాక్టర్ వేములపల్లి సురేష్ అధునాతన హంగులతో గ్రామ సచివాలయ భవనాన్ని నిర్మించి సకాలంలో ప్రభుత్వానికి అప్పగించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కడవకొల్లు నరసింహారావు, కొడాలి మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, డాక్టర్ వేములపల్లి సురేష్, పురిటిగడ్డ,వక్కలగడ్డ, పాగోలు గ్రామ సర్పంచులు మాతంగి రమ్య, వల్లూరి ఉమా, శ్రీనివాసరావు డీఎస్పీ మహబూబ్ బాషా ల తొ పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సాల్మన్ రాజు సస్పెన్షన్

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణంలో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజు వ్యవహార సరళి పలు వివాదాలకు తావిస్తోంది. ఇటీవల పట్టణంలో పెద్ద పెద్ద వృక్షాలు కొట్టి సొమ్ము చేసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగింది. తాజాగా బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు వసతులు లేవని ఆర్ఐఓకు లేఖ రాయడం వివాదాస్పదమైంది. అయితే బుధవారం బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాల్మన్ రాజును ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఎంవీ శేషగిరి బాబు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. సాల్మన్ రాజు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా గత ఏడాది ఆగస్టు 29వ తేదీన కళాశాల సివిక్స్ అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కే రాజ్యలక్ష్మి భర్త సతీష్ కుమార్ పై మచిలీపట్నం చిలకలపూడి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత ఏడాది సెప్టెంబర్ 2న ఈ ఫిర్యాదు పై డిఐఈఓ బొడ్డు ప్రసాద్ నిర్వహించిన విచారణకు సాల్మన్ రాజు గైరహాజరయ్యారు. పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు పై ఉన్నతాధికారులకు చెప్పకపోవడంపై నిర్వహించిన విచారణకు హాజరు కాకపోవడం సి. సి రూల్స్ కి వ్యతిరేకం. దీంతో సాల్మన్ రాజు ను కమిషనర్ సస్పెండ్ చేశారు. సస్పెండ్స్ ఉత్తర్వులను కృష్ణాజిల్లా డిఐఈఓ బొడ్డు ప్రసాద్ బుధవారం అందజేశారు.

టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా జన్ను

విశాలాంధ్ర-గుడివాడ : టైలర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా జన్ను శ్రీనివాసరావును అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక టైలరింగ్ స్ట్రీట్‌లో అసోసియేషన్ నూతన కార్యదర్శి శ్రీనువాసరావును పలువురు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రజరర్ ఎం.మంగరాజు, గౌరవ అధ్యక్షులు రసూల్ బేగ్, నాయకులు సిహెచ్ సత్యనారయణ, వి.నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆశయసాధనతో ముందుకు సాగుతున్న శాలిని

విశాలాంధ్ర-మచిలీపట్నం : అత్యున్నత శిఖరాలకు ఎదగాలనే శాలిని పట్టుదలే అన్ని రంగాల్లో ముందుండేలా చేస్తుందని పెదపట్నం గ్రామస్తులు వాపోతున్నారు. బందరు మండలం పెదపట్నం లో కృషి, పట్టుదలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ అన్ని రంగాల్లో ముందుండాలని సంకల్పమే శాలిని ముందుకు నడిచిందని, పురుషులతో దీటుగా తానేమీ తక్కువ కాదని రుజువు చేస్తు, బందరు మండలం పెదపట్నం గ్రామానికి చెందిన రాజారావు కుమార్తె మందపాటి శాలిని క్రమశిక్షణ, పట్టుదలతో ఎటువంటి కోచింగ్ లేకుండా, పట్టుదలతో ప్రజా సేవ చేయాలని దృక్పదంతో పేదవారి కష్టాన్ని తీర్చాలనే సంకల్పంతో మొదటి ప్రయత్నంలోనే ఆంధ్ర ప్రదేశ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రిక్రూట్మెంట్ ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించింది. కుటుంబ నేపథ్యం లో ప్రభుత్వ ఉద్యోగాలు లేని వ్యవసాయం చేసే రైతు కుమార్తె గ్రామీణ నేపథ్యం ఉన్న మహిళ ఎటువంటి కోచింగ్ లేకుండా స్వశక్తితో, పట్టుదలతో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రిక్రూట్మెంట్ ప్రాథమిక పరీక్ష కు ఉతీర్ణత సాధించింది. ఆడపిల్లలు అబలలు కాదు సబల అని మరొకసారి నిరూపించారు శాలిని. ఎంతోమంది దేశానికి సేవ చేసిన మహిళ నుండి స్ఫూర్తి పొందిన ఆమె ప్రజల బాధలు కష్టాలకు చలించి ఆమె పోలీసు వృత్తిలోకి రావటం పట్ల పెదపట్నం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు : కమిషనర్ మురళీకృష్ణ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 35 వార్డు సచివాలయాన్ని అకస్మికంగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తనిఖీ చేశారు. బుధవారం స్థానిక 35వ వార్డు లోని సచివాలయాంలోని రికార్డులపై అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సచివాలయంలో రికార్డులు సక్రమంగా లేకుంటే చర్యలు తప్పని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా సచివాలయ ఉద్యోగులు పాటించాలని, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

పన్నుల వసూళ్లపై దుష్టి పెట్టండి : కమిషనర్ మురళీకృష్ణ

పురపాలక సంఘ పరిధిలోని 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నుల వసూళ్లపై మున్సిపల్, సచివాలయ సిబ్బంది దుష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ పట్టణంలోని పన్ను బకాయిలను ఈ నెల 25తేది లోపు 100 శాతం వసూళ్లు చేయలని సిబ్బందికి అదేశాలు జారిచేశారు. మార్చి 31 వరకు సెలవులో కూడా మున్సిపల్ కార్యాలయంలో టాక్స్ కలెక్షన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయలన్నారు. ఈ సమవేశంలో మున్సిపల్ అసిసెంట్ కమిషనర్ రంగారావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం రద్దు : ఆర్ఐఓ

విశాలాంధ్ర-పెడన : స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయక తప్పదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పరీక్షలు నిర్వహించడానికి ఉన్న ప్రతికూల పరిస్థితులను ప్రిన్సిపాల్ సాల్మన్ రాజు ఇంటర్మీడియట్ బోర్డుకు రాతపూర్వకంగా తెలిపారు. ఈ నేపథ్యంలో కళాశాలకు పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయవద్దని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు, మరికొందరు అభ్యర్థించారు అయితే పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయక తప్పదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఈ రద్దు అనేది ఈ సంవత్సరం వరకు మాత్రమే వర్తిస్తుందని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మొవ్వ హైస్కూల్లో జన్యా సైంటిఫిక్ రంగోలి పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో రామన్ ఎఫెక్ట్ నుపురస్కరించుకొని సైంట్ ఫిక్ రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు అందజేసినట్లు బుధవారం ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకట శ్రీధర్ తెలిపారు. జన్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో అతిథిగా పాల్గొన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆ ఫౌండేషన్ ప్రతినిధి సాయిరాం పాల్గొని బహుమతులు పంపిణీ చేశారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తాడంకి విద్యార్థిని

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బాకి మాధవి తన సత్తాను చాటి ఉమ్మడి కృష్ణాజిల్లా తరుపున కబడ్డీ ఆడి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదాకాంత తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ గత నెలలో 27, 28 తేదీలలో చిత్తూరు జిల్లా నగరిలో అంతర్ జిల్లా స్థాయిలో కబడ్డీ అండర్ 14 సంవత్సరాల విభాగంలో తన ప్రతిభను కనపర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎన్నికైన ఏకైక బాలిక గా మాధవి నిలిచిందన్నారు. ఈ పోటీలకు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుల ఎ.పి.రాజు ని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రజా సంక్షేమ అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం అని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిలి గడ్డ రక్షణ నిధి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పీటిసి సభ్యులు కోట శ్యాముల్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చెరకు సర్సారెడ్డి, జి చెన్నకేశవరెడ్డి, పలువురు ప్రభుత్వ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టిడ్కో జగనన్న ఇళ్ల సాధనకై

సీపీఐ పోరుబాటకు తరలిరండి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: టిడ్కో జగనన్న ఇళ్ల సాధనకు సీపీఐ గురువారం విజయవాడలోని ధర్నా చౌక్‌వద్ద తలపెట్టిన మహాధర్నాకు లబ్ధిదారులంతా తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు కోరారు. జి కొండూరు మండలం చెవుటూరు గ్రామానికి చెందిన పేదలను జగనన్న ఇళ్ల లబ్ధిదారులను బుధవారం ఆయన కలిసి వారు మాట్లాడారు. ఇప్పటికైనా టిడ్కో, జగనన్న ఇళ్లను చిత్త శుద్ధితో సరిపడా నిధులతో పూర్తిచేసి లబ్ధిదారులకు సత్వరమే అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రెండు నెలలుగా నిర్విరామంగా వివిధ రూపాలలో చేపట్టిన పోరుబాటలో భాగంగా, మార్చి 2వ తేదీన విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద జరగనున్న మహాధర్నాకు పెద్దఎత్తున లబ్ధిదారులు తరలిరావాలని కోరారు. గూడులేని పేదవానికి సొంతింటి కలను నెరవేరుస్తామని అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత అందని ద్రాక్షవంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను దశాబ్దాలుగా దగా చేయటం పరిపాటిగా మారిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలోని టిడ్కో ఇల్లు, ప్రస్తుత ప్రభుత్వంలోని జగనన్న ఇల్లు కూడా అదే తంతుగా మారాయని సీహెచ్ కోటేశ్వరరావు విమర్శించారు. సీపీఐ మైలవరం కార్యదర్శి బుడ్డి రమేష్, జి. కొండూరు మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి మహాధర్నా ప్రాధాన్యతను వివరించి లబ్ధిదారులంతా మహాధర్నాకు తరలిరావాలని కోరారు. దూరు దావీదు, లింగాల చింతయ్య, జ్ఞానానందం, దూరు బాబు, కొర్లపాటి ఇజ్రాయిల్, ఆదిమ్మ, ఏసమ్మ, గుంజ వెంకమ్మ, జమలమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

సీపీఐ మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్థానిక 18వ డివిజన్ శాఖ విస్తృత బ్రాంచి కమిటీ సమావేశం షేక్.బాబూలాల్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశానికి నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు టిడ్కో, జగనన్న ఇళ్ళ లబ్ధిదారులకు తక్షణమే ఇళ్ళు ఇవ్వాలని కోరుతూ మార్చి 2వ తేదీన జరిగే మహాదర్నాకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో 18వ డివిజన్ శాఖ కార్యదర్శి అంబడిపూడి మోహన్‌కుమార్, సహాయ కార్యదర్శిలు కూరాకుల స్టాలిన్, గుంజా క్రాంతికుమార్, కోశాధికారి పాశం ఆంజనేయులు, పార్టీ స్థానిక సీనియర్ నాయకులు జల్ది చిన్నారావు, గుంజా గోపాలం, శాఖ ఏఐఎఫ్‌బి అధ్యక్షులు నజీర్, మేడెబోయిన విజయరావు, వేముల శ్రీను, మహంకాళి జగన్నాథం, దారా మల్లేశ్వరరావు, ఉస్తేల రాహేల్ బాబు, శాఖ ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి సంగుల నాగబాబు, దారా దాసు, కూరాకుల డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పోరుబాట వెళ్లవద్దంటూ సీపీఐ నాయకుల హౌస్ అరెస్టులు

పోలీసుల తీరును ఖండించిన సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : టిడ్కో, జగనన్న కాలనీ ఇళ్ల సాధన కోసం లబ్ధిదారులతో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం విజయవాడలో నిర్వహించతలపెట్టిన 'సీపీఐ పోరుబాట' మహాధర్నాకు వెళ్ల వద్దంటూ ఎన్టీఆర్ జిల్లాలోని అనేక గ్రామాల నాయకులకు బుధవారం సాయంత్రం నుంచి పోలీసులు ఫోనులు చేసి హెచ్చరిస్తు న్నారు. సీపీఐ విస్సన్నపేట మండల కార్యదర్శి ఎస్.త్యాగరాజును హౌస్ అరెస్టు చేశారు. తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి నాగూల్‌కు పోలీసులు ఫోన్ చేసి బెదిరించారు. నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు తదితర నేతలను ముందస్తు అరెస్టు చేశారు. గ్రామాలలో సీపీఐ నాయకుల కదలికలపై ఆరా తీస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్. కోటేశ్వరరావు స్పందిస్తూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. పోలీసుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహాధర్నాకు అనుమతి ఇచ్చి ఇప్పుడు పోలీసుల ద్వారా ఇలాంటి చర్యలకు పాల్పడటం ఏమిటి?అని ప్రశ్నించారు. సామాన్యులు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లే ప్రయత్నాలను అడ్డుకుంటూ ప్రశ్నించే గొంతులు లేకుండా చేయలానుకోవటం దుర్మార్గం అన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు భయపడేది లేదని పేదల సమస్యలను పరిష్కరించే వరకు ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

గ్యాస్‌ధర పెంపు దారుణం

పెంచిన ధరను ఉపసంహరించుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-విజయవాడ : సామాన్యుల నడ్డివిరిచేలా వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచటం దారుణమని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు సుమారు 400 రూపాయలు ఉన్న వంట గ్యాస్ ధర గడిచిన ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో దాదాపు రూ.1200 చేరుకోవటం చూస్తే నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వానికి పేద, మధ్యతరగతి ప్రజలపై వారికి ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతుందని విమర్శించారు. దేశంలో త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాలకు ఎన్నికలు ముగియగానే వంట గ్యాస్‌పై రూ.50, కమర్షియల్ గ్యాస్ ధర రూ.350 పెంచుతూ ప్రజలపై భారం మోపటం సరికాదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై సబ్సిడీలు ఇస్తూ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం అది కూడా సక్రమంగా ఇవ్వకపోవటం ప్రజలపై మరింత భారం పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధర పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజలపై ఈ గ్యాస్ ధర పెంపు మరింత భారమవుతుందని పేర్కొన్నారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్

విశాలాంధ్ర-తిరువూరు: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ లక్ష్యంగా అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ పనిచేస్తుందని సంఘ జిల్లా అధ్యక్షుడు ఎం సాయి కుమార్ అన్నారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్‌లో బుధవారం ఏఐఎస్ఎఫ్ పట్టణ నిర్మాణ మహాసభ జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కే సుభానీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత సీపీఐ నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ నానాటికీ దిగజారుతున్న విద్యా ప్రమాణాలను కాపాడుతూ, నిరుద్యోగ యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా ఏఐఎస్ఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. విద్యా వ్యవస్థ పట్ల పాలకులు అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని ఎండగడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడతామని ఆయన తెలిపారు. తిరువూరు నియోజకవర్గంలో పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం, విద్యా సంస్థల అభివృద్ధి మెరుగైన సదుపాయాల కల్పనపై దృష్టి సారించామన్నారు. ఇటీవల తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి, శిథిలమైన భవనాలను పరిశీలించి, సమస్యలు గుర్తించామని, అదనపు తరగతి గదుల నిర్మాణం ఆవశ్యకతను అధికారుల దృష్టికి తెచ్చామని, సానుకూలంగా స్పందించిన అధికారులు నూతన భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం తిరువూరులో విద్యార్థి సమాఖ్య నూతన కమిటీ ఎన్నుకున్నారు. నగర సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా అనిల్, రాహుల్, ఉపాధ్యక్షులుగా రాము, సహాయ కార్యదర్శి మెర్సీ, కోశాధికారిగా యూనిష్, కమిటీ సభ్యులు గా చెర్రీ, రాంబాబు, కిషోర్, అఖిల్, అవినాష్, నాగలక్ష్మి లు ఎన్నికైనారు.

వైద్యశాలకు పాపులర్ షూమార్టు కుర్చీలు విరాళం

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక కొత్తపేటలోని నగర పాలక సంస్థకు చెందిన షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాలకు, వైద్య చికిత్స నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం 25 ఫైబర్ కుర్చీలను బుధవారం హాస్పటల్ మెడిలక్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీకి పాపులర్ షూ మార్టు గ్రూపు సంస్థల తరుపున విరాళంగా అందజేశారు. గతంలో ఆసుపత్రి వారు పాపులర్ షూ మార్టు వారికి లేఖ రాయటంతో స్పందించి వారు కుర్చీలు అందించారు. గర్భిణీల సౌకర్యార్థం కుర్చీలు ఇచ్చినందుకు వారికి వైద్యాధికారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపులర్ షూ మార్టు ప్రధాన కార్యాలయ బాధ్యులు కె.శ్రీనివాస్, సీహెచ్. రవీంద్ర కుమార్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజార్ ప్రక్షాళన దిశగా చర్యలు: ఏడీఈ

విశాలాంధ్ర-ఇబ్రహీం పట్నం : ఇబ్రహీం పట్నం రైతు బజార్లో గత కొంత కాలంగా వినియోగదారులకు వ్యాపారులకు మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏడీఈ కిషోర్ తెలిపారు. రైతు బజార్ కాదు.. ఇది దళారీ బజార్ అనే శీర్షికతో విశాలాంధ్ర దినపత్రిక ప్రచురించిన కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ విషయాన్ని సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారణకు ఆదేశిస్తామని తెలిపారు. రైతు బజార్లో ధరలలో వ్యత్యాసం ఉన్న మాట వాస్తవమేనని, రైతు బజారుకు ఇన్చార్జి ఈవో మాత్రమే ఉన్నారని, ప్రస్తుతం ఉన్న ఎస్టేట్ అధికారి మూడు రైతు బజార్లను పర్యవేక్షిస్తున్నారని ఈ విధంగా అందుబాటులో ఉండలేకపోవటం వలన ఇలా జరిగిందని తెలిపారు. అయితే ఇప్పటికే ఇబ్రహీంపట్నం రైతు బజార్ ఈవో బాలాజీ దృష్టికి వచ్చిన 3 షాపులను ఒక రోజు చొప్పున ఆపడం జరిగిందని, ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా రైతులతో కూడా ఈ విషయంపై చర్చించి రైతులు పండించిన కూరగాయలను తీసుకువచ్చి రైతు బజార్ లో అమ్ముకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

7 హిల్స్ ఫార్మసీ నూతన బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజా సేవే లక్ష్యం గా గత 30 సంవత్సరాలుగా మెడికల్ రంగంలో సేవలందిస్తున్న 7 హిల్స్ ఫార్మసీ నూతన బ్రాంచ్‌ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. విజయవాడ నక్కల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 7 హిల్స్ ఫార్మాసిని మాజీ పార్లమెంటు సభ్యులు, లైలా గ్రూప్ సంస్థ ఛైర్మన్ గోకరాజు రంగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా రంగంలో ఏంతో అనుభవం కలిగి ఎవ్వరు ఇవ్వని డిస్కౌంట్‌ను ఇస్తునందుకు 7 హిల్స్ ఫార్మసీ అధినేత దేగల ప్రభాకర్‌ను అభినందించారు. నాణ్యతకు మారు పేరుగా 7 హిల్స్ అందిస్తున్న సేవలు రానున్న రోజుల్లో మరింతగా విస్తరించాలని ఆయాన ఆకాంక్షించారు. దేగల ప్రభాకర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక డిస్కౌంట్ ఇస్తున్న ఏకైక ఫార్మసీ7 హిల్స్ ఫార్మసీ అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజా సేవ చేసేందుకే వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ నగరంలో ఉచిత డెలివరీ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచామని, విజయవాడలో నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 7 హిల్స్ ఫార్మసీ ని ఆదరిస్తున్నారు రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అమూల్‌పరిశ్రమపై ఉన్న ప్రేమ ఆంధ్ర పాడి పరిశ్రమపై లేదు!

సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గుజరాత్ రాష్ట్రానికి చెందిన పాల పరిశ్రమ అమూల్‌పై ఉన్న శ్రద్ధ ఆంధ్రాలో ఉన్న పాడి పరిశ్రమపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి లేకపోవటం శోచనీయం, అసెంబ్లీ గత ఎన్నికల ముందు పాడి పరిశ్రమలకు సబ్సిడీ ఇచ్చి ఆదుకుంటామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి రైతుల ను ఆదుకోకపోవడంతో నిత్యం పాల ధరల పెంచాల్సి వస్తుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. ఈ రోజు నుంచి పెంచిన పాల ధరలను ఉపసంహరించాలని కోరుతూ మిల్క్ ప్రాజెక్టు వద్ద 'నిరసన కార్యక్రమం' చేపట్టారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పెంచిన విజయ పాలధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని, రవాణా ఛార్జీల, ముడి సరుకులు, ప్యాకింగ్ మెటీరియల్స్ ఖర్చులు పెరగడంతో పాల ధరలు పెంచామని సంస్థ నిర్వాహకులు చెబుతున్నారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరగడంతో పాల ధరలను పెంచారు. ఈ ఏడాదిలో పాల ధరలు మూడు సార్లలో రూ.6 రూపాయలు పెరగటం జరిగిందన్నారు. ఈ పెరుగుదలకు పరోక్షంగా, ప్రత్యక్షంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, సీఎం జగన్ పాడిరైతులకు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకుంటామని చెప్పారు. అది ఆచరణలో సాధ్యం కాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా ఖర్చులు పెంచడం, జీఎస్టీలు విధించడం వలన పాల ఉత్పత్తి పై భారం పెరిగింది. సామాన్యులకు పన్నుల భారాలు వేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంకదుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి.భాస్కరరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, డి.వి.రమణబాబు, తూనం వీరయ్య, ఓర్సు భారతి, దోనేపూడి సూరిబాబు, దుగ్గిరాల సీతారావమ్మ, కుర్రా శివకుమార్, ఆర్.మైఖేల్, టి.పూర్ణయ్య, దాసిన నారాయణరావు, శీలం సోమేశ్వరరావు, బెవర శ్రీనివాసరావు, చింతాడ పార్వతి, తమ్మిన దుర్గ, దుర్గాసి రవణమ్మ, ఎస్కే.నజీర్, ప్రత్తిపాటి రాజు, సి.హెచ్.ఇ.అరుణకుమార్, రాయన గురునాథం, భార్గవ్, ఎం.రామకృష్ణ, కె.చిన్నారావు అంజూర సూరిబాబు, బాపనపల్లి వీరాంజనేయులు, సి.హెచ్.శ్రీధర్, కె.సురేష్, డి.పుష్ప, లంకే సాయి, అయ్యప్ప, పి.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రం తరలింపును సమర్థిస్తూ ర్యాలీ

విశాలాంధ్ర-వీరులపాడు: జుజ్జూరు మండల సాధన, నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జుజ్జూరు గ్రామాన్ని మండల కేంద్రం చేయ్యాలని భారీగా ర్యాలీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి మేరీ మాత విగ్రహం వరకు నడుచుకుంటూ ర్యాలీ ని నిర్వహించారు. గ్రామంలో ఐదు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీటింగ్ లో పలువురు మాట్లాడుతూ జుజ్జూరు గ్రామాన్ని మండలాన్ని చేయడానికి మెజారిటీ పంచాయతీలు, సహకార సంఘాలు, విద్యా కమిటీ సంఘాలు, సుమారు 5000 మందితో పోస్ట్ కార్డులతో మద్దతు తెలపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు గ్రామ సర్పంచ్ రమావత్ కోటి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం,దుర్గంపూడి వేణుగోపాల్ రెడ్డి(లాయర్), జిల్లేపల్లి స్వామి, వేముల వెంకటనారాయణ, లాల్ అహ్మద్ గౌస్, పూల రాంబాబు, మేడికొండూరు రవి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో నగరం మొదటి ర్యాంక్ సాధించేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్-2022 కెపాసిటి బిల్డింగ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతుల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ ఐవీ ప్యాలస్‌లో పీపీటీ ద్వారా సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి మాట్లాడుతూ ఇప్పటికె ప్రతి మంగళవారం మొబైల్ కోర్ట్ ద్వారా శానిటరీ ఇనస్పెక్టర్లు తనిఖీ చేయించి నిషేధించిన ప్లాస్టిక్‌ను సీజ్ చేయటం, జరిమానాలు విధించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కల్లంలోని మిర్చి చోరీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామం లో రైతు లు వారు పండించిన మిర్చి పంటను లింగగుడెంవెళ్లే రోడ్డు ప్రక్కన వున్న పంట పొలాలాల్లో కల్లా లు వెర్పాటు చేసుకొని మిర్చీనీ వెండబెట్టి గ్రే డింగ్ చేసిఅరబోచుకునారు బుధవారం తెల్లవారు జామున రైతు కల్లం వద్దకు వెళ్లి చూడగా మిర్చీ చోరికి గురి అయినదిఅని తెల్సు కొన్ని అన్ని రైతు కర్ల. శ్రీను స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. సుమారు 15 కింటాలు పై గా చోరికి గురి అయినట్లు తెలిపారు. కింటా మిర్చీ సుమారు రూ.22 వేలు ధర పలుకు తుందని చోరికి గురైన మిర్చీ సుమారు రెండు లక్షలు ఉంటుందని వాపోతున్నాడు.

తిరువూరు నగర పంచాయతీ
టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.574/2022/ఇ1 తేది : 01-03-2023

తిరువూరు నగర పంచాయతీ 2021-22 సం॥నకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం బేసిక్‌గ్రాంటు రెండవ ఇన్స్టాల్మెంట్ నుండి సి.సి రోడ్లు నిర్మాణము మొత్తం 5 వర్కులు మరియు సాధారణ నిధుల నుండి వైట్‌లైమ్ పౌడర్ సప్లయి చేయుటకు 1వర్కు టెండర్లు పిలువబడమైనది.

1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది :	02-03-2023, సాయంత్రం 4.00 గం॥లకు
2) బిడ్ స్వీకరణకు ఆఖరి తేది :	16-03-2023, సాయంత్రం 4.00 గం॥లకు

కావున పై పనుల వివరములకు మరియు డౌన్‌లోడ్‌కు www.tender.apeprocurment.gov.in చూడవచ్చును అని తెలియజేయడమైనది.

కమిషనర్
తిరువూరు నగర పంచాయతీ

దస్తావేజు పోయినది.

కొండపాటూరి వెంకట రవీంద్రబాబు తండ్రి : జమలయ్య. డోర్ నెం: 67-6-10, దర్శిపేట . 2వలైన్, పటమట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా నివాసి నైన నేను ది. 24-02-2023న ఇల్లు మారుచున్న సందర్భములో బోళ్ళపాడు విలేజి లోని నాకు చెందిన ఖాళీ నివేశన స్థలం 290.4 చ.గ. లకు చెందిన సర్వే నెం:52/2.3 ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం:6788/2014 గల దస్తావేజు పోయినది.కావున సదరు దస్తావేజు దొరికిన వారు పై అడ్రసు కు తెలియజేయగలరని మనవి.

అయ్యో అవ్వా .... కొంచెం సేపు చూద్దాం....

విశాలాంధ్ర-విజయవాడ : ప్రతి నెలా ఒకటవ తేదిన వంటీర్లు ఇంటింకీ వెళ్లి సామాజికి ఫించన్లు పంపిణీ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒంట్లో ఒపిక లేక నడవలేని వృద్దులకు,కూలిపనులకు వెళ్లే వారికి చాలా సౌకర్య వంతంగా ఉంటుంది. ఒకటవ తారీఖు ఉదయం కోసం పేద వర్గాలు ఎదురుచూస్తున్నారు. అయితే ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతితో కొందరికి అవస్థలు తప్పటం లేదు. సాంకేతిక సమస్యతో వృద్దులు, వలంటీర్లులు ఇబ్బందులు పడుతున్నారు. వయసు పెద్దదికావటంతో వృద్దులకు, ఇళ్లలో, హెూటల్స్‌లో అంట్లుతోమటం, తాపీపనులు వంటి చేతితో పనిచేసే వారికి చేతివ్రేళ్ల మీద ఉండే గీతాలు ఉండటంలేదు. దీంతో బయోమెట్రిక్ పడడటం లేదు. దీంతో చాలా సేపు వేచిఉండాల్సి వస్తుంది. చేతి వ్రేళ్ల గోడలకు రుద్ది అటు ఇటు రుద్దుతూ, నొక్కుకుంటూ అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకరికి వేలిముద్ర పడకపోయే సరికి అక్కడే ఉండే మరోకరు నాకు ఇవ్వమ్మా... మందు బిళ్ల వేసుకునే టైమ్ అయిందీ అంటూ వేడుకోలు. వాళ్లకి తరువాత చూడు అంటూ ఇతరుల హడావిడి. ముందు వచ్చిన వారికి ఇవ్వకుండా వేరే వాళ్లకి ఇచ్చే ప్రయత్నం చేస్తే స్థానికంగా రడగ. ఒకటవతేది 9 గంటల లోపు ఎక్కువ మందికి పంపిణీ చేయాలని ఆత్రుత వలంటీర్లది. ఎంతమందికి ఇచ్చారో పైఅధికారులకు లెక్కలు చెప్పాల్సి ఉంటుంది. మార్చి 1వ తేది బుధవారం విజయవాడ భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలో దీప్తి అనే వలంటీర్లు ఒక వృద్దురాలి బయోమెట్రిక్ పడక అరగంట సేపు అవస్థలు పడ్డారు. ఈ ఎలక్ట్రానిక్ బయోమెట్రిక్ విధానం కాకుండా పుస్తకంలో వేలిముద్ర వేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని వృద్దులు ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నారు.

పింఛన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పె న్షన్ అందజేసిన సర్పంచ్ వేల్పుల



విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి. ఆధ్వర్యంలో నూతనంగా నియమించుకున్న జగనన్న సచివాలయం కన్వీనర్లు గృహసారధులు, వలంటీర్లతో కలిసి పెన్షన్ లబ్ధిదారుల యొక్క ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కాకాని. పద్మ సచివాలయం 2 జె సి ఎస్ కన్వీనర్ పరగటి మధు మురళి.గృహ సారథులు పిడిమర్తి అమల.వణుకూరి వంశీ వలంటీర్ వేల్పుల రాము బొడ్డు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ A.P.Endowments Tribunal
Amaravathi at Pedakakani
వారి కోర్టులో
O.A. 306/2021

Between :
1. The Asst. Commissioner, Endowments Department, Vijayawada
2.Sri Raghunadha Swamy Temple, Golla palli, Nuzvid Mandal, Rep by its E.o
- Petitioners
and
Settipalli Phani Kumar & another
- Respondents

To,
R2 : Potluri Rama Swamy,
S/o. Lakshmana Swamy, R/o. Plot No : G2, D.No: 59A-21/3/31B, Sujana Residency, Vijayanagar Colony, Vijayawada -7

పై నెంబరు దావాలో రెస్పాండెంటు-2 హాజరు నిమిత్తం పై కోర్టువారు ది.13-03-23వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై రెస్పాండెంట్ పైన తెలిపిన కోర్టుకి ది.13-03-2023 ఉదయం గం.10.30లకు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని పక్షంలో మీ పరోక్షం కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా తేది : 13-03-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

L.L.Narasimham,
V. Hemalatha
Advocates, Vijayawada.

మహారాజశ్రీ A.P.Endowments Tribunal
Amaravathi at Pedakakani
వారి కోర్టులో
O.A. 307/2021

Between :
1. The Asst. Commissioner, Endowments Department, Vijayawada
2.Sri Raghunadha Swamy Temple, Golla palli, Nuzvid Mandal, Rep by its E.o
- Petitioners
and
ChalamalaSetti Venkata Rao & another
- Respondents

To,
R2 : Potluri Rama Swamy,
S/o. Lakshmana Swamy, R/o. Plot No : G2, D.No: 59A-21/3/31B, Sujana Residency, Vijayanagar Colony, Vijayawada -7

పై నెంబరు దావాలో రెస్పాండెంటు-2 హాజరు నిమిత్తం పై కోర్టువారు ది.13-03-23వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై రెస్పాండెంట్ పైన తెలిపిన కోర్టుకి ది.13-03-2023 ఉదయం గం.10.30లకు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని పక్షంలో మీ పరోక్షం కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా తేది : 13-03-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

L.L.Narasimham,
V. Hemalatha
Advocates, Vijayawada.

ప్రకటన

నా క్లయింట్ యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ ఆర్.ఆర్. గార్డెన్స్ వెంకట మెడోస్ అపార్ట్‌మెంట్ డోర్ నెంబర్: 59ఏ- 21 - 7/1ఏ, ఫ్లాట్ నెంబర్: 303 కాపురస్తులు చౌడవాడ గణపతి గారి కుమారుడు చౌడవాడ సతీష్ బాబు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ...

నా క్లయింట్ ది. 01.02.2023న బండి వేంకటేశ్వర రావు గారి కుమారుడు బండి శ్రీ రంగ నాగమల్లేశ్వర రావు గారి వద్ద తన తాలూకు షెడ్యూల్ స్థిరాస్తి అనగా యన్.టి.ఆర్. జిల్లా విజయవాడ రూరల్ గుణదల సబ్-రిజిష్టర్ వారి ఇలాఖ నందు దస్తావేజు నెంబర్: 1661/2004గా రిజిష్టరు కాబడిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, గుణదల రీ. సర్వే నెంబర్ 376 దాఖలా చ.గ. 216.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము కొనుగోలు చేయుటకు ది.01.02.2023 విక్రయ ఖరారు అగ్రిమెంట్ చేసుకొని ఉన్నారు.

సదరు దస్తావేజు నెంబర్: 1661/2004కు, G.P.A. No. 2477/2000, విక్రయ దస్తావేజు నెంబర్: 5547/1993, 302/1971 నెంబర్ల లింక్ డాక్యుమెంట్లు అయి ఉన్నది మరియు O.S.No./458/1985, 460/1985 దావా నెంబర్లుగా పరిష్కారము అయిఉన్నది.

షెడ్యూల్ : లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ గుణదల సబ్ రిజిష్టర్ వారి ఇలాఖా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ గుణదల రీ సర్వే నెంబర్: 376కు, దాఖలా చ.గ. 216.0 స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:
తూర్పు : వెలగపూడి సీతారామయ్య స్వామి గారి ఆస్తి,
దక్షిణం : పిన్నమనేని రామకోటేశ్వరరావు గారి ఆస్తి.
పడమర : అ.33.0 వెడల్పుగల రోడ్డు
ఉత్తరం : యస్.జి.బాషా గారి ఆస్తి ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 216.0లు లేక చ, మీ. 180.60 4ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు సదరు స్థలము పై నాకు గల యావత్తు ఇజ్మెంట్ హక్కులతో సహా సదరు పై ఆస్తి పైన తెలిపిన చౌడవాడ గణపతి గారి కుమారుడు చౌడవాడ సతీష్ బాబు గారు సుందరం హోం ఫైనాన్స్ విజయవాడ వారి వద్ద హామీగా ఉంచి రుణమునకు పొందుటకు నిర్ణయించు కొని ఉన్నారు. కనుక సదరు పైన పేర్కొన బడిన స్థిరాస్తి తాలూకు హక్కు దారులు ఎవరైనా ఉన్న మరియు ఎవరికైనా సదరు ఆస్తి పై వారసత్వపు హక్కులు గాని, తగాయిదాలు కానీ, కోర్టు డిక్రీలు గానీ, విక్రయ అగ్రిమెంట్ గాని, తనఖాలు గాని మరి ఏ ఇతర తగాదాలు యుండి ఉన్నట్లు అయితే ఈ ప్రకటన తేదీ నుంచి ఒక వారం రోజులలోపు లిఖిత పూర్వకముగా చౌడవాడ గణపతి గారి కుమారుడు చౌడవాడ సతీష్‌బాబు గారి డోర్ నెంబర్: 59ఏ 21-7/ఏ వెంకట మెడోస్ అపార్ట్ మెంట్, ఆర్.ఆర్. గార్డెన్స్, విజయవాడ వారికి లికిత పూర్వకముగా ఎకనాలెడ్జ్మెంట్‌తో సహా తెలియజేయవలయును. తదుపరి వచ్చు క్లైమ్స్ మా క్లయింట్ పై బైండ్ చేయజాలవు.

L.V.V.N.BHANU PRIYA., M.Com, B.L.
S.R.V.S.S. LAKSHMI, M.A., M.L.
ADVOCATES
G-3, IIIrd Floor, Classic Towers,
Moghalrajpuram.Vijayawada.

దళితుడు భూమిని కబ్జా చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దళితుడు అయిన వరప్రసాద్‌ను తుపాకితో బెదిరించి భూకబ్జాకు పాల్పడిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు,ఆ పార్టీ మీడియా కన్వీనర్ లక్ష్మీపతిరాజాతో పాటు ఇతర అనుచరులపై హత్యా ప్రయత్నం,భూ కబ్జా కేసులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలి.అలాగే బాధితుడి ప్రాణానికి,అతని భూమికి రక్షణ కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి నగర అధ్యక్షులు కందుల పేరయ్య డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశం ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కెవిపిఎస్ అధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో దళిత,ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో రౌంట్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. నన్ను బెదిరించిన వారిపై ఇంతవరకు కేసులు నమోదు చేయలేదని పోలీసులు కూడా నా స్థలంలోకి నన్ను వెళ్ళవద్దు అంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల మీద చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిల్లి.సురేంద్రబాబు,దాసరి సువర్ణరాజు,శ్వేత బుడుమూరి,నల్లపు నీలాంబరం,జీ .రవిబాబు,కే ప్రకాష్ కుమార్,అప్పికట్ల జీవరత్నం,దళిత సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో మాదిగ అమరవీరుల సంస్మరణసభ

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : ఎస్సీ వర్గీకరరణ సాధనకోసం ఆసువులుబాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ఇన్‌చార్జి మల్లాది రామారావు అధ్యక్షతన రెడ్డిగూడెం మెయిన్ సెంటర్ నందు ఈ సందర్భంగా మల్లాది రామారావు మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌లో నదిలో స్నానం చేస్తున్న ఒక దళిత బాలికను అ సభ్యకరంగా తిట్టి కొట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందూరి నాగేశ్వరరావు, పి రమేష్, దుర్గారావు, చాట్ల రవి, సగ్గుర్తి సుబ్బారావు, ఇస్సాక్, విస్సంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

ముదిరిన నకిలీ పత్రాల వ్యవహారం

ఒకరి ఆత్మహత్యాయత్నం.. సమగ్ర విచారణకు డిమాండ్

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో రెవిన్యూశాఖ ద్వారా జారీ అయిన నకిలీ ధృవపత్రాల వ్యవహారం ముదిరి, ఒకరి ఆత్మహత్యాయత్నానికి దారి తీసింది. గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న ఈ తంతుపై సమగ్ర విచారణ చేపట్టాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది. వివరాల్లోకి వెళితే... విస్సన్నపేట ఎస్సీవాడకు చెందిన నందిపాం దానియేలు అనే రైతు తాను సాగు చేస్తున్న భూమిని ఆన్‌లైన్ చేయాలని తన వద్ద ఉన్న పత్రాలతో రెవిన్యూ అధికారులను సంప్రదించారు. ఇది జాప్యం జరగటంతో కొందరు గ్రామ పెద్దల ద్వారా అధికారులపై ఒత్తిడి తేవటంతో దానియేలు వద్ద ఉన్నవి నకిలీ పత్రాలుగా అధికారులు నిర్ధారించటంతోపాటు, పోలీసుశాఖను విచారించాలని కోరారు. ఈ విషయం మంగళవారం 'విశాలాంధ్ర' దినపత్రికలో 'నకిలీ ధృవపత్రాల కలకలం' అనే శీర్షికతో వార్త ప్రచురితమయ్యింది. ఈలోగా పోలీసులు విచారణ పేరుతో తనను పిలిచారని, సంబంధిత భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్‌డీడ్ కోసం రూ.1.5లక్షలు ఖర్చు చేయగా, అధికారులు న్యాయం చేయకపోగా తన వద్ద ఉన్న కాగితాలు నకిలీవిగా ధృవీకరించి, పోలీసులకు ఫిర్యాదు చేశారనే ఆవేదనతో దానియేలు మంగళవారం పురుగుమందు సేవించి, ఆత్మహత్యాయత్నం చేశారు. గుర్తించిన కుటుంబసభ్యులు క్షతగాత్రుడిని విజయవాడ తరలించి, వైద్యసేవలందిస్తున్నారు.

ఎలా వస్తున్నాయి...? రెవిన్యూశాఖలో గతంలో పొజిషన్ ధృవీకరణలతో ఆరంభమై, తాజా ఘటనలో పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్‌డీడ్ వరకు నకిలీల వ్యవహారం కొనసాగింది. ఇది కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నా, సంబంధితశాఖ దీనిని అడ్డుకునే దిశగా విచారణ చేయలేదని తెలుస్తోంది. రెవిన్యూశాఖలో జరుగుతున్న వ్యవహారాన్ని సంబంధితశాఖ అధికారులే విచారణ చేపట్టాల్సి ఉండగా, పోలీసులను విచారించాలని కోరటం, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకునేందుకు ఆస్కారం లేని పోలీసుశాఖ స్పందించటం అనుమానాలకు తావిస్తోంది.

మహారాజశ్రీ A.P.Endowments Tribunal
Amaravathi at Pedakakani
వారి కోర్టులో
O.A. 304/2021

Between :
1. The Asst. Commissioner, Endowments Department, Vijayawada
2.Sri Raghunadha Swamy Temple, Golla palli, Nuzvid Mandal, Rep by its E.o
- Petitioners
and
Ravi Babu Rao & another - Respondents

To,
R2 : Potluri Rama Swamy,
S/o. Lakshmana Swamy, R/o. Plot No : G2, D.No: 59A-21/3/31B, Sujana Residency, Vijayanagar Colony, Vijayawada -7

పై నెంబరు దావాలో రెస్పాండెంటు-2 హాజరు నిమిత్తం పై కోర్టువారు ది.13-03-23వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై రెస్పాండెంట్ పైన తెలిపిన కోర్టుకి ది.13-03-2023 ఉదయం గం.10.30లకు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని పక్షంలో మీ పరోక్షం కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా తేది : 13-03-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

L.L.Narasimham,
V. Hemalatha
Advocates, Vijayawada.

మహారాజశ్రీ A.P.Endowments Tribunal
Amaravathi at Pedakakani
వారి కోర్టులో
O.A. 305/2021

Between :
1. The Asst. Commissioner, Endowments Department, Vijayawada
2.Sri Raghunadha Swamy Temple, Golla palli, Nuzvid Mandal, Rep by its E.o
- Petitioners
and
Chalamala Setti Venkata Rao & 2 Other
- Respondents

To,
R2 : Potluri Rama Swamy,
S/o. Lakshmana Swamy, R/o. Plot No : G2, D.No: 59A-21/3/31B, Sujana Residency, Vijayanagar Colony, Vijayawada -7

పై నెంబరు దావాలో రెస్పాండెంటు-2 హాజరు నిమిత్తం పై కోర్టువారు ది.13-03-23వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై రెస్పాండెంట్ పైన తెలిపిన కోర్టుకి ది.13-03-2023 ఉదయం గం.10.30లకు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని పక్షంలో మీ పరోక్షం కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా తేది : 13-03-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

L.L.Narasimham,
V. Hemalatha
Advocates, Vijayawada.

నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జగనన్న గృహ నిర్మాణాలు, నాడు-నేడు పనులను గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుని నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జగనన్న గృహ నిర్మాణాలు, నాడు-నేడు పనుల ప్రగతి, స్పందన అర్జీలు, జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంపై స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి బుధవారం కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, తహాశీల్థార్లు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు పూర్తి చేసి రానున్న ఉగాది నాటికి లబ్దిదారులతో సమూహిక గృహ ప్రవేశాలను జరిపించాలన్న బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారుల కృషి అవసరమన్నారు. ప్రతి పేదవానికి పక్కా గృహాం అందించాలన్న లక్ష్యం నేరవేర్చడం మన అందరి కర్తవ్యంగా భావించాలన్నారు. గృహ నిర్మాణాల ప్రగతిలో ఎటువంటి అలసత్వం వహించినా ఉపేక్షించబోనన్నారు. జిల్లాలో జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న గృహాల్లో ఉగాది నాటికి సుమారు 16 వేలకుపైగా గృహలు గృహ ప్రవేశాలు జరిపించాల్సి ఉందన్నారు. తుది దశ నిర్మాణంలోని గృహాల లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడి నిర్మాణం పూర్తి చేయడంలో వారికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. నిర్మాణాలను పూర్తి చేయడంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పడు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, లబ్దిదారులతో ప్రతి రోజు పరస్పరం చర్చించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. రూఫ్ లెవల్, రూఫ్ కాస్టింగ్ దశలోని గృహా నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల లే అవుట్లలో ప్రారంభించాల్సిన గృహా నిర్మాణాలను పూర్తి చేసేలా కార్యచరణ రూపొందించాలన్నారు. ఏపీ సేవా సర్వీస్‌కు సంబంధించి 1,646 అర్జీలు నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. స్పందనలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాంలో పెండింగ్‌లోని 422 అర్జీలపై చర్యలు తీసుకోవాలన్నారు. నాడు నేడు పథకంలో చేపట్టిన అదనపు తరగతి గదులు, ప్రహరి గోడలు, మరుగుదొడ్లు, వంట షెడ్లు నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేసి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ ఎస్.నుపూర్‌అజయ్, డీఆర్వో కే.మోహన్‌కుమార్, హౌసింగ్ పీడీ శ్రీదేవి, డీఇ రవికాంత్ పాల్గొన్నారు.

రిటైల్ అవులెట్లతో నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను విక్రయించాలి

మత్స్య సంపదకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి తాజా నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను వినియోగదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను సూచించారు. పీఎం మత్స్య సంపద యోజన పథకం అమలు కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కమిటి చైర్మన్, కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మత్స్య సంపదకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి వారికి ఆదాయాన్ని రెట్టింపు చేయడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన మత్స్య ఆహారాన్ని అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నెలకొల్పే యూనిట్లు మత్స్యకారుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా ఉండాలన్నారు. ఫిష్ రిటైల్ అవులెట్లు, ఫిష్ రిటైల్ మార్కెటింగ్ హబ్‌లు, ఫిష్ కియోస్క్ ఐస్‌బాక్సులతో కూడిన టూవీలర్, త్రీ వీలర్ మోటర్ సైకిళ్ళ పంపిణీ, లైవ్‌ఫిష్ అమ్మక కేంద్రాల యూనిట్లు నెలకొల్పేందుకు సబ్సిడి అందిస్తున్నట్లు తెలిపారు. మత్యకారులు చేపలు వేటాడి జీవనోపాధి కల్పించేందుకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉత్పత్తి చేసిన దాదాపు 15 లక్షల చేప పిల్లలను కృష్ణానదిలో విడుదల చేయడం జరిగిందని, మరో 10 లక్షల పిల్లలను కొనుగోలు చేసి విడుదల చేయాల్సి ఉందన్నారు. 3 యూనిట్లు చేపపిల్లలను విడుదల చేసేందుకు రూ.9 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి మత్స్య సీడ్‌ను సరఫరా చేసే ఏజెన్సీని ఖరారు చేయాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఒక్కొక్కటి రూ.20 లక్షల వ్యయంతో 9 ఇన్స్‌లేటడ్ వాహనాలు, ఐస్ బాక్సులతో కూడిన మోటర్ సైకిల్‌ను 12 మంది లబ్దిదారులకు మంజూరు చేస్తున్నామన్నారు. రూ.3 లక్షలతో ఐస్బాక్సులతో కూడిన 3 చక్రల వాహనాన్ని, రూ.20 లక్షలతో 14 లైవ్ ఫిష్ వెండింగ్ కేంద్రాలు, రూ.10 లక్షలతో 6 లైవ్ ఫిష్ వెండింగ్ కేంద్రాలు, రూ.10 లక్షలతో 2 ఫిష్ కియోస్క్‌లు, రూ.50 లక్షలతో 3 ఫిష్ వాల్యూ యాడెడ్ ఎంటర్ ప్రైజస్ యూనిట్, రూ.14 లక్షల వ్యయంతో ఒక ఫ్రెష్ వాటర్ బయో ఫ్లాక్ ఏర్పాటుకు ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు అనుమతి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న మత్స్య సంపదను పెంచేలా మత్స్యకారులను ప్రోత్సహించాలన్నారు. మత్స్య అవులెట్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు నగరంలో ఇరిగేషన్, ఆర్‌టీసీ, వీఎంసీ, మార్కెటింగ్, పశుసంవర్థక, పంచాయతీరాజ్ ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో అనుమతులకు ఆయా శాఖాధికారులతో చర్చించి అవుట్‌లెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖాధికారి ఏ.నాగరాజా, డీడీ శ్రీనివాస్‌నాయక్, జిల్లా వ్యవసాయాధికారి ఎం.విజయభారతి, డీఆర్‌డీఏ ఎస్.కిరణ్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రుక్మాందయ్య, పీఎంఎస్ డైరెక్టర్ గోవిందరాజులు, ఏడీ చక్రాణి, ఎఫ్‌డీవోలు పీ.అఖిల, కే.నాగబద్ర, బీ.లెనిన్‌బాబు పాల్గొన్నారు.

వినియోగదారుల సేవ లక్ష్యంగా ఐడీబీఐ

విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : బ్యాంకు అభివృద్ధి పథంలో నడుస్తోందని ఐడీబీఐ చీఫ్ జనరల్ మేనేజరు , జోనల్ హెడ్ ఏ . జోసెఫ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఐడీబీఐ బ్యాంకు విజయవాడ రీజియన్ లో 33 వ శాఖను అయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ నమ్మకం , విలువలతొ కుడిన సేవలతో వినియోగదారుల సేవ ను లక్ష్యంగా ఐడీబీఐ బ్యాంకు పని చేస్తోందన్నారు. ఆనతి కాలంలోనే బ్యాంకు ప్రజాభిమానం చూరగొని దిన దినాభివృద్ధి చెందిందన్నారు. బ్యాంకు కు సంబందించిన అనేక విషయాలు వినియోగదారుల అభిరుచులకు , అవసరాలకు అనుగుణంగా తయరు చేసి అమలు పరుస్తుంటుందని ఇది కుడా ఐడీబీఐ ముందడుగు వేయడానికి దోహదం చేసిందన్నారు. ఐడీబీఐ ఉద్యోగుల అంకిత భవంతో కూడిన సేవలు వెలకట్టలేమన్నారు . పోరంకి ప్రాంతంలో వినియోగదారుల సౌకర్యార్థం నూతన బ్రాంచి ని ఈరోజు ప్రారంభిచామన్నారు. వినియోగదారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని ప్రయోజనాలు పోందాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐడీబీఐ జనరల్ మేనేజరు వి .వాసు దేవన్ , డిజిఎంలు జాయ్ రాజన్ , శైలజ , పార్ధుషా , బ్రాంక్ మేనేజరు సంజీవ్ కుమార్ , తదితర ప్రముఖులు , బ్యాంకు వినియోగదారులు పాల్గోన్నారు .

మార్చ్ బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ 32వ ఎడిషన్ మెడీకాల్ ఎక్స్ పో

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మెడ్ ఎక్స్పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడీకాల్ మార్చి 17 నుండి 19 వరకు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతుంది. ఈ మెడీకాల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుండి అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శస్త్రచికిత్సా ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుంది.మెడీకాల్ వారు షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్టార్మ్ కూడా నిర్వహిస్తున్నారు. మెడీకాల్ లో, వైద్యం నిర్వహణ కలిసి మేథోపరంగా ఉత్తేజపరిచే సెమినార్లు, వర్క్షాప్లు, అన్కాన్ఫరెన్స్ లు, ఆసుపత్రులని నడపడంలోని వ్యాపార అంశాలపై పరిజ్ఞానాన్ని పొందడానికి, వ్యాప్తి చేయడానికి మెడికల్ ఫ్రైటర్నిటీ కోసం ఓపెన్ డిస్కషన్ సెషన్లని అందిస్తుంది. మెడీకాల్ బ్రెయిన్‌స్టార్మ్ లోని ఇంటరాక్టివ్ హెల్త్ కేర్ ఇంటెలిజెంట్సియా క్లుప్తంగా జ్ఞానాన్ని అందిస్తుంది.

ద్విచక్రవాహనాల కోసం బీఎస్ 6 ప్రమాణాలు కలిగిన ఆటోమోటివ్ ఇంజిన్ ఆయిల్స్‌ను విడుదల చేసిన యునో మిండా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్(ఓఈఎం)లకు ప్రొప్రైయిటరీ ఆటోమోటివ్ పరిష్కారాల టియర్ 1 సరఫరాదారు యునో మిండా, తమ బీఎస్ 6 ప్రమాణాలు కలిగిన ఆటోమోటివ్ ఇంజిన్ ఆయిల్స్‌ను ద్విచక్ర వాహనాల కోసం విడుదల చేసింది. ఆటోమొబైల్ పరిశ్రమలో ఇంధన సామర్థ్యం కలిగిన ఇంజిన్ ఆయిల్స్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం కోసం ఈ కంపెనీ లక్ష్యంగా పెట్టుకోవడంతో పాటుగా తమ వినియోగదారుల మారుతున్న డిమాండ్‌ను సైతం తీర్చనుంది. మరీ ముఖ్యంగా తమ వాహనాల కోసం అత్యధిక పెర్ఫార్మెన్స్ లుబ్రికెంట్ల కోసం వెదుకుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చనుంది.

నెక్సన్ ఈవి కాశ్మీర్ టు కన్యాకుమారి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు టాటా మోటార్స్, తన ఎలక్ట్రిక్ ఎస్యువి నెక్సన్ ఈవిని శ్రీనగర్ నుండి కన్యాకుమారి వరకు సవాలుతో కూడిన ప్రయాణాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఫిబ్రవరి 25 నుండి, నెక్సన్ ఈవి నాన్-స్టాప్ డ్రైవ్లో 4 రోజుల్లో 4000 కి.మీలు ప్రయాణిస్తుంది. వాహనాన్ని ఛార్జ్ చేయడానికి మాత్రమే స్టాప్లు చేయబడుతుంది. ఈ ఈవి అత్యంత వేగవంతమైన కె2కె డ్రైవ్ రికార్డును సృష్టించింది. దీనిపై టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మార్కెటింగ్, సేల్స్, సర్వీస్ స్ట్రాటజీ హెడ్, వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ, 'కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికత కాబట్టి, వాస్తవ ప్రపంచంలో ఈవీల సామర్థ్యాలు, అవకాశాలను ప్రదర్శించడం చాలా ముఖ్యం. నిజ సమయ పరిస్థితుల్లో నెక్సన్ ఈవీతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రయాణాన్ని ప్రారంభించడం ద్వారా, మా పర్యావరణ వ్యవస్థ భాగస్వాములు ఇన్స్టాల్ చేసిన పెరుగుతున్న ఛార్జింగ్ స్టేషన్లతో పాటు, నెక్సన్ ఈవి యొక్క సుదూర శ్రేణి యొక్క ప్రయోజనాలకు సంబంధించిన నిశ్చయాత్మకమైన రుజువును అందించడం ద్వారా మేము ఇప్పటికే ముందస్తులో ఉన్నాం' అన్నారు.

న్యూ ఇండియా కోసం సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ కొత్త మ్యూజిక్ ప్రోపర్టీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): 'రాజసంగా జీవించటం' అనే స్ఫూర్తిని సంబరంగా జరుపుకుంటూ సీగ్రామ్స్ రాయల్ స్టాగ్, రాయల్ స్టాగ్ బూమ్బాక్స్ అనే ఒక వినూత్నమైన మ్యూజికల్ అనుభవాన్ని సమర్పిస్తోంది. ఇది, ట్రెండును అనుసరించటం కాక, ట్రెండును సృష్టించే, నిరంతరం మనసును స్పృశించే అనుభవాలను అన్వేషించే యువతరపు సవ్వడి. ఒక ప్రత్యేకమైన ప్రీవ్యూలో బ్రాండ్, ఇందులో ఏమేమి లభించనున్నాయో మచ్చుకు చూపించింది. రాయల్ స్టాగ్ బూమ్బాక్స్, సంగీతంలో రెండు భిన్నమైన ధృవాలు, బాలీవుడ్ మధురగీతాలు, ఉర్రూతలూపే హిప్-హాప్ లను, ఒక కొత్త సౌండ్ స్కేప్స్ ను సృష్టించేందుకు, అసలైన సంగీతాన్ని తయారు చేసేందుకు, కలిపి ముందుకు తీసుకువచ్చే సాహసాన్ని చేస్తోంది.

సంచితా దత్తా సేన్‌తో భేటీ అవ్వండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఎంబ్రేస్ ఈక్విటీ అనే థీమ్‌కు అనుగుణంగా, అమెజాన్ ఇండియా తన రెండవ ఎడిషన్ షెల్స్ అమెజాన్ క్యాంపెయిన్ ద్వారా నిర్వహించే, ఆవిష్కరణలు చేసే మహిళలను ప్రధాన స్రవంతికి తీసుకు వచ్చి ప్రోత్సహిస్తోంది. సంచిత దత్తా సేన్, సెపో (షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ ప్రొటెక్షన్ ఆపరేషన్స్) కాటలాగ్ డిస్కవరీ ట్రస్ట్ ఆపరేషన్స్ విభాగంలో ఇన్వెస్టిగేషన్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. మహిళలు వైవిధ్యం, ఈక్విటీ, చేరికల పట్ల కంపెనీ నిబద్ధతను బలపరిచే అమూల్యమైన అనుభవాలు, విశిష్ట నైపుణ్యాలను తీసుకువచ్చే విభిన్న ప్రతిభావంతుల సముదాయాన్ని అమెజాన్ కలిగి ఉంది. అమెజాన్‌లో కార్యకలాపాలు, లాజిస్టిక్స్, కస్టమర్ సపోర్ట్, హ్యూమన్ రిసోర్సెస్, రిటైల్, ఎడబ్ల్యుఎస్, కస్టమర్ ఫుల్‌ఫిల్‌మెంట్, ట్రాన్స్‌పోర్టేషన్, ఫైనాన్స్ వంటి వివిధ విభాగాలలో వేలాది మంది మహిళలు పని చేస్తున్నారు. ఈ అవకాశాల ద్వారా, అమెజాన్‌లో మహిళలు వారి వృత్తిపరమైన, ఎంటర్‌ప్యూనరల్ ప్రయాణాలలో కొత్త శిఖరాలను చేరుకునేందుకు అవకాశం కల్పిస్తుంది.

రియల్‌మీ జీటీ3 స్మార్ట్‌ఫోన్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మీ తాజాగా రియల్‌మీ జీటీ3ని బుధవారం ప్రారంభించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఛార్జింగ్ పవర్‌తో దాని తదుపరి తరం స్పీడ్ ఫ్లాగ్‌షిప్ మొబైల్‌గా ఇది నిలవబోతుంది. మొబైల్ వరల్డ్ కాంగ్రెస్-2023లో ప్రపంచవ్యాప్తంగా 240వాట్స్. పరిశ్రమలో 240వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీని భారీగా ఉత్పత్తి చేయడంలో రియల్‌మీ మొదటి బ్రాండ్ అవుతుంది. జీటీ సిరీస్‌లో జీటీ2 ప్రో సిరీస్ వరకు రియల్‌మీ అత్యంత అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలను అందించింది. ఇప్పుడు స్పీడ్ లిమిట్ బ్రేకర్‌గా రియల్‌మీ జీటీ3 నిలవబోతున్నది. మొబైల్ పరిశ్రమలో కొత్త బెంచ్‌మార్క్‌లను ఈ సిరీస్ సెట్ చేస్తున్నదని రియల్‌మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈఓ మాధవ్ షేత్ తెలిపారు.

బాలుర ఓపెన్ షెల్టర్‌లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : బాలుర ఓపెన్ షెల్టర్‌లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కే.అప్పారావు అన్నారు. స్థానిక పూర్ణానందం పేటలోని నవజీవన్ బాలభవన్ స్వచ్ఛంద సేవా సంస్థచే నడుపుతున్న బాలుర ఓపెన్ షెల్టర్‌ను బుధవారం ఆయనతో పాటు కమీషన్ సభ్యులు పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు. బాలుర నివాస గదులను, బాత్ రూమ్‌లు, భోజనశాల ఇతర వసతులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనలో అశ్రద్ధ చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పిల్లలను వెంటనే వారి ప్రాంతాలకు తిరిగి పంపాలన్నారు. ఎక్కువ కాలం పిల్లలను షెల్టర్‌లో ఉంచరాదని, తల్లితండ్రులు, వారి సంరక్షకుల ఆచూకీ తెలియక పోయినట్లయితే వారికి పేపరు ప్రకటన ద్వారా ఆచూకీ తెలుసుకోవలని, ఆ విధంగా కూడా ఆచూకీ తెలియని పిల్లలను బాలల సంరక్షణా విభాగం, బాలల సంక్షేమ కమిటి ద్వారా దత్తతకు ఏర్పాటు చేయాలన్నారు. త్రాగు నీరు, ఇతర అవసరాల కొరకు పిల్లలకు 24 గంటలు నీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలని, బాలల హక్కుల వుల్లంఘనను కమిషన్ సీరియస్ తీసుకుంటుందని హెచ్చరించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ : విశ్వసంపద వెల్ఫేర్ ఫౌండేషన్, త్రినాట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఆర్టీసీ కాంప్లెక్స్ లో కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఆటో కార్మికులు, ఆర్టీసీ కార్మికులు,బస్సు యాత్రికులు సుమారు 200 మందికి పైగా ఈ వినియోగించుకున్నారు. స్వచ్ఛందంగా మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ వారు ఈ సేవలు అందించినందుకు రెండు సంస్థల వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలిపారు. విశ్వసంపద వ్యవస్థాపకులు బి.వి చంద్రశేఖర రావు మాట్లాడుతూ రెండవ వార్షికోత్సవ సందర్భంగా జరుగు కార్యక్రమాల్లో భాగంగా ఈ కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మా సర్వీస్‌లు ఆన్‌లైన్ ద్వారా యోగ,మెడిటేషన్, పిల్లలకి పెద్దలకి మోటివేషన్ క్లాసెస్, భగవద్గీత క్లాసులు ఇలాంటి 15 రకాల ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని వివరించారు. తల్లి తండ్రి లేని పిల్లలకి ఉచితంగా ఆన్లైన్ ద్వారా అనేక ప్రత్యేకమైన కోర్సులు అందిస్తూ వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. త్రీనాట్స్ ఫౌండేషన్ శ్రీప్రియ మాట్లాడుతూ వైవాహిక జీవితంలో భార్య భర్తల మధ్య సమస్య వచ్చినప్పుడు దాని నుండి ఎలా బయటపడాలి, ముందుగానే అలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే వాటిపై సైకలాజికల్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని చెప్పారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో కంటి వైద్య శిబిరం నిర్వహించుకొనడం కోసం అనుమతి ఇచ్చినటువంటి ఆర్.ఎం. దానం, ట్రాఫిక్ చీఫ్ సూపరింటెండెంట్ బషీర్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిఆరు.

భూ సేకరణలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లదు

జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జాతీయ రహదారి విస్తరణకు భూ సేకరణలో రైతులకు ఎటువంటి నష్టం లేకుండా మార్కెట్ ధర ప్రతిపాదన నిర్ణయించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ తెలిపారు. విజయవాడ-ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా బుధవారం జేసీ రెవెన్యూ అధికారులతో కలిసి జి.కొండూరు మండలం దుగ్గిరాలపాడు, పెంట్రంపాడు, గంగినేనిపాలెం, తెల్లదేవరపాడు, సున్నంపాడు గ్రామాల పరిధిలో మార్కెట్ ధర ప్రతిపాదనపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో సేకరించిన భూములకు రైతులకు ఎటువంటి నష్టం లేకుండా మార్కెట్ ధర నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో తహాశీల్థార్ ఆర్‌వీవీ.రోహిణిదేవి, మండల సర్వేయర్ భాను మంగేష్కర్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బిమా నగదు పంపిణీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలం లో ని అనిగండ్లపాడు గ్రామంలో వైఎస్ఆర్ భీమా పథకం ద్వారా భీమ నగదు ను గౌరవ సర్పంచ్ బి . జ్యోతి బ్రహం చేతుల మీదుగా బుదవారం అందజేశారు. అనిగండ్లపాడు గ్రామానికి చెందిన పరిటాల ఏడుకొండలు మృతి చెందడంతో వైఎస్సార్ భీమ పథకం కింద మంజూరు అ యి న లక్ష రూపాయలు నగదును వారి భార్య త్రివేణి కు అంద జెయుట జరిగినది, కార్యక్రమం లో పంచఈతి కార్యదర్శి మ్యోహమ్మద్ హలీమ్ మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మవతి పాల్గొన్నారు.

చదువులో క్రీడలు కూడా ఒక భాగం కావాలి : ఎస్ఐ శ్రీనివాస్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : మనిషికి మానసిక ఆనందంతోపాటు శారీరిక దృఢత్వాన్ని మరియు చదువులో ఏకాగ్రతను కూడా పెంచే క్రీడలు చదువులో ఒక భాగం కావాలని ఇబ్రహీంపట్నం ఎస్సై శ్రీను తెలిపారు. ఫెర్రీ రోడ్ లోని గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాల క్రీడా ప్రాంగణం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యలమందరావు అధ్యక్షతన నర్సరీ నుండి రెండో తరగతి వరకు గల పాఠశాల విద్యార్థులకు జరిగిన ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎస్సై శ్రీను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడలను క్రీడా జ్యోతి ని వెలిగించి ప్రారంభించి, క్రీడలను వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించరు.

కె.ఎల్ రావు పార్క్ ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : డాక్టర్ కె.ఎల్ రావు పార్క్ ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నగర పర్యటనలో భాగంగా ఆమె బుధవారం 46వ డివిజన్‌లోని డాక్టర్ కె.ఎల్ రావు పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి డివిజన్‌లోని పలు వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్క్‌లో ప్రజలకు అందుబాటులో ఉన్న షేటిల్ కోర్ట్, స్కిటింగ్, పిల్లల ఆటపరికరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం 145 సచివాలయం పరిధిలోని పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ, వాలంటీర్, గృహసారధులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

నగరంలో వీధి కుక్కలను నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో వీధి కుక్కలను నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లోని డాగ్ ఆపరేషన్ యూనిట్‌లో ఏర్పాటు చేసిన వీధి కుక్కల ఆపరేషన్ ప్రక్రియను కమిషనర్ బుధవారం పరిశీలించారు. డాగ్ ఆపరేషన్ యూనిట్‌లో షెడ్‌లు, నీటి సరఫరా, సిబ్బంది పనితీరుతో సహా పేర్కొన్న యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్‌ల కోసం అందించిన సౌకర్యాలను స్వయంగా పరిశీలించి, అక్కడ ఏవైనా లోపాలు కనిపిస్తే కమిషనర్‌కు నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో రోజుకు సుమారు 60 కుక్కలను పట్టుకుని ఆపరేషన్ యూనిట్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) ఆపరేషన్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు, కుక్క ప్రేమికులు ఈ అంశంలో వీఎంసీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పెంపుడు కుక్కల యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పెంపుడు కుక్కలకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ (ఏఆర్‌వీ)తో ఆపరేషన్ చేసి టీకాలు వేయించుకోవాలని సూచించారు. రేపటి నుంచి ఏర్పాటు చేసిన 3 మొబైల్ వాహనాలు 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీధి కుక్కలన్నింటికీ యుద్ధ ప్రాతిపదికన టీకాలు వేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సంబంధిత ఏఎంఓహెచ్, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, ఏఎన్‌ఎంలు తమ పరిధిలో వీధికుక్కల సర్వే నిర్వహించాలని, ఏప్రిల్ 2023 చివరికి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిచంద్, వైద్యులు, బ్లూక్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.